క్లుప్తంగా

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి

కోస్గి: విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతీసుకొని బోధనచేయాలని జిల్లా విద్యాశాఖ ఏఎంఓ విద్యాసాగర్ సూచించారు. తొలిమెట్టు రెండోదశలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల స్థాయిని మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషిచేయాలన్నారు. వెంకటయ్య, సత్యకుమార్, డీఆర్పీలు వీరుమల్లేష్, జానకీరాం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక

నారాయణపేట రూరల్: పట్టణంలోని మీని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో జాజాపూర్ జెడ్పీ స్కూల్ విద్యార్థులు ప్రతిభకనబరిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయా విద్యార్థులను హెచ్‌ఎం కనకప్ప, డీఎస్ఓ భానుప్రకాష్, టీచర్లు సత్యనారాయణ, నిర్మల, మధుసూధన్‌రావు, నిర్మల, సురేఖ, పీఈటీ కృష్ణవేణి అభినందించారు. అండర్ 14, 17 బాలురు, బాలికల విభాగాల్లో పాల్గొని నవీన్, శిరీష, మహేష్ జట్లు జిల్లా స్థాయి పోటీలకు వెళ్తున్నట్లు తెలిపారు.

పీఆర్టీయూ సభ్యత్వనమోదు

ఊట్కూరు: ప్రభుత్వం ఉపాధ్యాయులకు మధ్యాంతరభృతిని కల్పించాలని పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి కోరారు. గురువారం మండలంలోని ముగ్దుంపూర్, ఎర్గాట్‌పల్లి, నిడుగుర్తి పాఠశాలలో పీఆర్టీయూ సభ్యత్వాన్ని చేపట్టారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల న్యాయమైన హక్కుల పరిష్కారంకోసం పీఆర్టీయూ సంఘం ముందుంటుందని తెలిపారు. శ్రీనివాస్, భాస్కర్, శేఖర్‌రెడ్డి, వెంకటప్ప పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మక్తల్: ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని గురువారం ఎమ్మార్సీ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు తెచ్చి వంట చేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అధ్యక్షురాలు పద్మమ్మ, వెంకటమ్మ, జ్యోతి, రాజమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల హర్షం

మరికల్: టీఎస్ఆర్టీసీ విలీన బిల్లుపై గవర్నర్ తమిళిసై ఆమోదం తెలపడంతో ఆర్టీసీ ఉద్యోగ సంఘం నాయకులు వెంకట్రామారెడ్డి, చారి, సుదర్శన్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



మరికల్‌లో ఓటరు నమోదు అవగాహన ర్యాలీలో అధికారులు, గ్రామస్తులు

నారాయణపేట రూరల్ : మండలంలోని కొల్లంపల్లి, సింగారంతోపాటు పలు గ్రామాల్లో ఓటరు నమోదుపై గురువారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. బ్యానర్లు, ప్లకార్డులతో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీపీ కార్యాలయం వద్ద మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేయించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అతిపెద్ద ఆయుధమని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, సీసీలు, మహిళా సంఘం సభ్యులు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దామరగిద్ద: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కును కల్గి ఉండాలని ఎంపీడీఓ శ్రీధర్ అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులచే మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఓటునమోదు చైతన్య కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, మహిళ సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధన్వాడ: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సింధుజా అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఓటుహక్కుపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ గాయత్రి, ఏఈ ప్రవీణ్ పాల్గొన్నారు.

మరికల్: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సునిత అన్నారు. మండల మహిళా సంఘంసభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఓటునమోదుపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఓటుహక్కు పొందడం మన హక్కుగా భావించాలని యువతకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, హెచ్‌ఎం దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలో మహిళ సమైఖ్య ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ రాజు గురువారం ఓటునమోదుపై చైతన్యర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటునమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ అమీర్, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, ఏపీఎం వనితకుమారి, ఆర్ఐ శ్రీశైలం, ఏపీఓ సత్యప్రకాష్ పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలో గురువారం ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా మహిళా సంఘం సభ్యులు, విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి నూతన ఓటర్లను నమోదు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యశోద,ఐకేపీ అధికారి రాజు,మహిళా సంఘం సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నర్వ: ఓటు హక్కు చైతన్యంపై గ్రామాల్లో ప్రత్యేక ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి, పెద్దకడ్మూర్, ఆయా గ్రామాల్లో గురువారం పాఠశాలల విద్యార్థులు ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో గురువారం ఓటుహక్కు చైతన్యంపై గ్రామాల్లో ప్రత్యేక ర్యాలీలు నిర్వహించారు. ఈ మేరకు.. తహసీల్దార్ సతీష్‌కుమార్.. మాట్లాడుతూ 18ఏండ్లు పైబడినవారందరు ఓటునమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్ కార్డులో పేర్లు, చిరునామ, తప్పొప్పులున్నవారు బీఎల్ఓలను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్‌కుమార్, సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి, శంకరమ్మ, సులోచన, మురళీధర్‌రెడ్డి, సావిత్రమ్మ, భాస్కర్, ఎంపీఓ లక్ష్మినర్సింహారాజు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..



మాగనూర్‌లో..



ఊట్కూరులో..

ఆర్థిక అక్షరాస్యత, పొదుపుపై కళాజాతా



పొదుపుపై అవగాహన కల్పిస్తున్న కళాజాతబృందం

ఊట్కూరు: మండలంలోని పగిడిమారిలో గురువారం ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, పొదుపు తదితర విషయాలపై కళాజాత నిర్వహించారు. కళాజాత బృందం ఆటపాటల ద్వారా బ్యాంకువారు అందిస్తున్న పథకాలపై వివరించారు. జీవన్‌జ్యోతి, అటల్‌పెన్షన్ యోజన, ఎడ్యుకేషన్‌లోన్, గోల్డ్‌లోన్ తదితర పథకాలపై కళాబృందం అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సులోచన, మురళీధర్‌రెడ్డి, సతీష్‌కుమార్, శ్రీధర్ రెడ్డి, బ్యాంకుమిత్ర విష్ణుమూర్తిగౌడ్, తేజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక మున్సిపల్ పార్కు వద్ద చేపట్టిన సమ్మె గురువారం నాటికి నాల్గోరోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు టీడీపీ సీనియర్ నాయకుడు ఓంప్రకాష్ ముదిరాజ్ మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇందిర, శారధ, రాణి, సుజాత, చక్రవేణి, సువర్ణ, హరిక తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26వేలివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.. అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పుమేరకు గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీలకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్యాక్రమంలో యూనియన్ ప్రతినిధులు చంద్రకళ, ఉమామహేశ్వరి, భారతీ, రమాదేవి, పుష్పలత, ప్రమీల, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని పట్టణంలో ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట గురువారం చేపట్టిన నిరవధిక సమ్మెకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మినారాయణ మద్దతు పలికి మాట్లాడారు.. అంగన్‌వాడీలకు నెలకు రూ. 26 వేతనం అందజేయాలని, గతంలో ప్రభుత్వం ప్రకటించిన అన్నిహామీలను చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు వెంకటయ్య, వెంకటేష్, గోవింద్‌రాజు, ఏఐటీయూసీ నర్సింహ, విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జమున, అర్జున్‌రాజు, రాధిక, శ్రీలత, అంబిక, జయమ్మ, కవిత, లక్ష్మి, సుకన్య, సురేఖ, మల్లమ్మ, భాగ్యమ్మ, వెంకటమ్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



కోస్గిలో.. మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి

దామరగిద్ద: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే అధికారులు కేంద్రాలన తెరిపించేందుకు రావడం సోచనీయమని సీపీఎం నాయకుడు మహేష్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిచేందుకు వచ్చిన ఎంపీడీఓ శ్రీధర్, సూపర్‌వైజర్‌ను అడ్డుకున్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించే వరకు కేంద్రాలను తెరిచేదిలేదని అడ్డుకున్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం సర్పంచ్ అమరేందర్‌రెడ్డి తనిఖీ చేశారు. చిన్నారులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. విధిగా చిన్నారులకు భోజనం పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

నారాయణపేట రూరల్: స్వాతంత్ర్య పోరాటంలో యావత్ భారతావనిని జాగృతం చేసిన భాషహిందీ అని ప్రచార్ సమితి ఉప ప్రచార కార్యదర్శి సుఖ్‌దేవ్ అన్నారు. గురువారం స్థానిక శాతవాహన కాలనీలోని హిందీ భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశంలో విభిన్న భాషలు ఉన్న ఏ రాష్ట్రానికి వెళ్లిన అందరికి అర్థమయ్యే భాష హిందీ అని, అందుకే రాజ్యాంగం దీన్ని జాతీయ భాషగా గుర్తించిందన్నారు. అదే విధంగా బండగొండ ప్రాథమికోన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు సుదర్శన్ తన సొంత డబ్బులతో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్సిల్, పెన్నులను పంపిణీ చేశారు. హిందీ ప్రాచార్ సమితి సభ్యుడు సత్యనారాయణ, కిశోర్, ప్రభాకర్, లక్ష్మీకాంత్, హెచ్‌ఎం శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గిరిజన గురుకుల విద్యాలయంలో గురువారం హిందీ భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ ఆకృతిలో కూర్చొని శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ సురేష్, నాగమణి, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌విలాస్, అధ్యాపకులు వరలక్ష్మి, రామకృష్ణన్, సాంబశివుడు, నర్సయ్య, మేరీ, శివయ్య, అరవింద్, మల్లేష్ పాల్గొన్నారు.



ధన్వాడలో హిందీ ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

కోస్గి: మండల పరిధిలోని సర్జఖాన్‌పేట జెడ్పీఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయగా విద్యార్థులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు హిందీలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. హిందీ బోధించే ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పేట-కొడంగల్ ఎత్తిపోతలు చేపట్టాలి

ఊట్కూరు: 69జీఓను అమలు పరిచి నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బిజ్వార్‌లో జలసాధన సమితి ఆధ్వర్యంలో కో-ఆర్డినేటర్ హెచ్ నర్సింహ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. వీరికి మద్దతుగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం 69జీఓను అమలు పరిచి పేట డివిజన్‌కు సాగునీరందించాలన్నారు. డివిజన్ ప్రాంతానికి తాగునీరు లేకపోవడంతో ఇక్కడి రైతులు పూణే, బొంబాయి, బెంగళూర్ పట్టణాలకు వలసలు వెళ్తున్నారని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ద్వారా పేట డివిజన్‌కు తాగునీరు అందదని, ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం ఎన్నికలకోసమేని ఎద్దేవా చేశారు. నాయకులు రంగారెడ్డి, నాగప్ప, విజయన్‌గౌడ్, రాజాగౌడ్, కృష్ణయ్య, సాక ప్రవీణ్, కొంగరి రాములు తదితరులు పాల్గొన్నారు.



బిజ్వార్‌లో సత్యాగ్రహం వద్ద మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఉపాధి సిబ్బందిపై ఆగ్రహం

ధన్వాడ: రికార్డులు కూడా సరిగ్గా రాయకుంటే ఎలా.. మీకు ఉద్యోగం అంటే తమాషాగా ఉందా అని డీఆర్‌డీఓ గోపాల్‌నాయక్ ఉపాధి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులపై మండల స్థాయి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా గ్రామాల్లో చనిపోయిన వారి ఖాతాలో ఉపాధి కూలీ డబ్బులు జమచేయడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే యంనోనిపల్లిలో మొక్కలు ఎన్ని పెంచారు.. వివరాలు రికార్డులో రాయకపోవడంతోపాటు మొక్కలు నాటిన స్థలంలో.. మళ్లీ తొలగించి సీసీరోడ్డు వేయడంతో ఆర్‌అండ్‌బీ అధికారులకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. యంనోనిపల్లి పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీఓ సద్గుణ, ఏపీఓ సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఏడీ సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలి

నారాయణపేట: మండలంలోని కొల్లంపల్లికి చెందిన దళితవడెప్ప కుటుంబానికి ఆ గ్రామ శివారులో 647సర్వే నంబర్‌లో ఉన్న భూమికి సంబంధించి సర్వే చేసి ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్న ఏడీ సర్వేయర్ రిపోర్టు ఇవ్వకుండా కాలక్షేపం చేస్తున్నారన్నారు. అతడిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. గురవారం స్థానిక అంబేద్కర్ భవనలోఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు.. వడెప్పకుటుంబం తమభూమిలో రెండుఎకరాల 18గుంటలో రైస్‌మిల్లు వేసుకునేందుకు అనుమతులను పొందారన్నారు. ఏడీ ద్వారా రిపోర్టుతీసుకోవాల్సి ఉందన్నారు. చంద్రశేఖర్, చంటి, పాండు, రమేష్, మాధవ్ పాల్గొన్నారు.

ఉపాధిహామీపై గ్రామసభ

ధన్వాడ: మండలంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ అమరేందర్‌రెడ్డి అధ్యక్షతన ఉపాధిహామీపై గ్రామసభ నిర్వహించారు. ఇప్పటీ వరకు చేసిన పనులగురించి వివరించారు. ఉపాధిహామీ పనిలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ సిద్ధిశ్వేర్, కార్యదర్శి మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేటలో బీజేపీ నిరసన

నారాయణపేట: రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చేపట్టిన 24గంటల ఉపవాస దీక్షను పోలీసులు భగ్నంచేసి అక్రమంగా అరెస్టుచేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పలువురు మాట్లాడుతూ.. తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతుందని, కేసీఆర్‌ను గద్దె దింపేరోజులు దగ్గరపడ్డాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నేరవేరుస్తుందన్నారు. నిరసనలో రఘురామయ్యగౌడ్, వెంకటయ్య, రఘువీర్‌యాదవ్, రాము, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి

మక్తల్: ఈ నెల 18నుంచి 22 వరకు జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సిన నైతిక బాధ్యత బీజేపీదేనని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు వెంకటయ్య, బోడితేజ, వెంకటేష్ అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాయం ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు.. కార్యక్రమంలో భీమేష్, రాములు, రవి, శివరాజ్, అంజప్ప పాల్గొన్నారు.

ముగిసిన శ్రావణమాస వేడుకలు



నారాయణపేటలో అయ్యప్పస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం



కృష్ణాలో..

నారాయణపేట రూరల్: జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలలో గురువారం భక్తులు అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రాల సరిహద్దులోని కాలబెలగుంది క్షేత్రంలో స్వామివారికి సుప్రభాతం, రుద్రాభిషేకం, బిల్వార్చన, అష్టోత్తరనామావళి, అభిషేకం, అలంకరణ, హారతి తదితర పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పట్టణంలోని అయ్యప్పస్వామి, సుభాష్‌రోడ్డు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేపట్టారు.

మక్తల్: పట్టణంలోని ఆంజనేయస్వామి, ఉమామహేశ్వరం, శ్రీమల్లికార్జునస్వామి ఆలయాల్లో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి సుప్రభాతం, రుద్రాభిషేకం, బిల్వార్చన, అభిషేకం, అలంకరణ, హారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కోస్గి: గుండుమాల్ మండల పరిధిలోని అమ్లికుంట్లలో వీరభద్రేశ్వరుడి ఆలయంలో భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, అలంకరణ, మహామంగళ హారతి తదితర పూజలు చేశారు. భక్తులకు ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పలు గ్రామానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలో నెలరోజులపాటు వివిధ గ్రామాల్లో, మద్దూరులో వివిధ ఆలయాల్లో అంగరంగ వైభోవంగా ఉత్సవాలను నిర్వహించారు. గురువారం అమవాస్యను పురస్కరించుకుని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మద్దూరులోని కురిహినిశెట్టి సమాజం ఆధ్వర్యంలో నెల రోజులపాటు సాగిన హరేరామ, హరే కృష్ణ మేల్కొపు భజన నేటితో ముగించారు. భక్తులు అన్ని ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, ఎంపీటీసీ వెంకయట్య, వివిధ పార్టీల నాయకులు సలీం, హన్మిరెడ్డి, వెంకట్‌రాములు గౌడ్, సంజీవ్, వీరారెడ్డి బుగ్గప్ప, మాదవరెడ్డి, రమేష్, భాస్కర్, గోవిందు, శివశంకర్ పాల్గొన్నారు.

నర్వ: శ్రావణమాసం చివరిరోజు అమావాస్య సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. గురువారం కృష్ణానది నుంచి జల్దిబిందెను తీసుకొచ్చిస్వామివారికి జలాభిషేకం, పంచమృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కృష్ణా: మండలంలోని ఖాన్‌దొడ్డిలో తాయమ్మదేవతకు శ్రావణమాసం ముగింపుతోపాటూ అమవాస్య సందర్భంగా గురువారం కృష్ణానది నుంచి జల్దిబిందెను తీసుకొచ్చిస్వామివారికి జలాభిషేకం, పంచమృతాభిషేకాలను అర్చకులు నిర్వహించారు. సర్పంచ్ నూకలి తిప్పయ్య, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం ముగింపుతోపాటూ అమవాస్య సందర్భంగా భక్తులు గురువారం కృష్ణానది నుంచి జల్దిబిందెను తీసుకొచ్చిస్వామివారికి జలాభిషేకం చేశారు.

ఎమ్మెల్యే ‘చిట్టెం’కు సన్మానం

మక్తల్: ఈ నెల 17న విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మోనేశ్వర ఆలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతాచారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని, అందుకోసం స్థలాలు కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, సభ్యులు వెంకటయ్య, సత్యనారాయణ, విశ్వనాథచారి, కృష్ణయ్య, మోనేస్, శ్రీనివాసులు, విష్ణుమూర్తి, రవి, రాజు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిరండి

మక్తల్: కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్లాపూర్ వద్ద సీఎం కేసీఆర్ పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభిస్తారని నియోజకవర్గ అధికార ప్రతినిధి రామలింగం అన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే చిట్టెం ఆధ్వర్యంలో తరలివెళ్లాలన్నారు. పట్టణ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ మొగులప్ప, మధు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కోస్గిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

కోస్గి: ప్రభుత్వం గతంలో ఇచ్చినహామీ మేరకు కోస్గిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయాలని బీజేపీ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ బాల్‌నర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. కోస్గిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంతోపాటు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఏర్పాటు చేస్తే అటు వ్యాపారులకు, ఇటు పేదవిద్యార్థులకు అనుకూలంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాము, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, సీబీ వెంకటేష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.